## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.27.08-2018.**

## <u>సూర్యారావుపేట పి.ఎస్‌లో నమోదైన రోడ్డు ప్రమాదం కేసులో జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెంబర్స్.287/2018 సెక్షన్ 337 ఐ.పి.సి** కేసులో నిందితుడైన క్రీస్తురాజుపురానికి చెందిన గూడపాటి నాని (24)పై ది.27.08.2018న 4వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడికి రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

విచారణలో... పైన పేర్కొన్న నిందితుడు ది.7.8.18న ప్రకాశం రోడ్డు ఫెడరల్ బ్యాంక్ రోడ్డు సమీపంలో అజాగ్రత్తగా, అతి వేగం మరియు నిర్లక్ష్యంగా మోటారు వాహనం నడుపుతూ షేక్ షరీఫ్ అనే వ్యక్తిని ఢీకొట్టి రోడ్డు ప్రమాదానికి కారణమయ్యారు. ఈ నేపథ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై బాధితుడు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన గూడపాటి నానిపై 4వ స్పెషల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి శ్రీదేవి గారు, ఈ రోజు అనగా ది.27.08.2018న నిందితుడికి రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---